# 10

# 1 రాజులు: ఇశ్రాయేలు సామ్రాజ్యం యొక్క ఔన్నత్య పతనాలు

**చదువవలసిన అధ్యాయాలు:** 1-19, 21, 22.

**శీర్షిక**

అసలు 1, 2 సమూయేలులు ఒకే గ్రంథం ఎలాగో 1, 2 రాజులు కూడ ఒకే గ్రంథం. 1, 2 సమూయేలు "మొదటి రాజులని," 1, 2 రాజులు కలిసి "2వ రాజులని" తెలియబడ్డాయి. మన ప్రస్తుతపు 1, 2 రాజులు 1 రాజులు 1:1లోని తొలి మాటనుబట్టి పెట్టబడింది. అప్పుడు హెబ్రీయులలో ఉన్నదాన్ని "ఇప్పుడు రాజు ... ."

**పూర్వ చరిత్ర**

1 రాజుల గ్రంథానికి రెండు సహజమైన విభజనలున్నాయి: (1) ఇశ్రాయేలీయులందరి మీద సొలొమోను ఏలుబడి మరియు (2) ఇశ్రాయేలు దక్షిణ రాజ్యంగాను, ఉత్తర రాజ్యంగాను విభజింపబడడం.

సొలొమోను యొక్క ఏలుబడితో 120 సంవత్సరాలు కొనసాగిన ఐక్య రాజ్య కాలము ముగిసిపోయింది. సొలొమోను దేవాలయాన్ని నిర్మించడంలో ప్రసిద్ధిగాంచాడు. అతని ఏలుబడి కాలంలో, ఇశ్రాయేలీ సామ్రాజ్యం ఆర్థికంగాను, రాజకీయంగాను, భౌగోళికంగాను శిఖరాగ్రాన్ని చేరుకుంది (4:21; 10:23, 24).

సొలొమోను మరణానంతరము, అతని కుమారుడైన రెహబాము చెడ్డ సలహాకు చెవినిచ్చాడు. ఉత్తరమున ఉన్న పది గోత్రాలు తిరుగుబాటు చేసి, ఇశ్రాయేలు రాజ్యంగా రూపొందారు. దక్షిణాదిని రెహబాము రెండు గోత్రములతో విడిచిపెట్టబడ్డాడు. ఇది యూదా రాజ్యమయ్యింది. ఆ సమయంనుండి భూభాగంలో ఎప్పుడును రెండు రాజ్యాలు ఉంటునే వచ్చాయి: ఒకటి ఉత్తరాదిని, రెండవది దక్షిణాదిని ఏలుబడి చేస్తునే ఉన్నాయి. ఆరంభ విద్యార్థులకు యిది తబ్బిబ్బుగా తెలియవచ్చు. ప్రతివానిని నేరుగా నిలపడానికి, కుడివైపున ఇశ్రాయేలు రాజులను, ఎడమవైపున యూదా రాజులను పేర్కొనుము.

2 సమూయేలు 7లో దావీదుకు వాగ్దానం చేసినందుకు గాను యూదా రాజులు దావీదు రాజ వంశాన్ని కొనసాగించారు. కొందరు మంచివారు, కొందరు చెడ్డవారు. ఉత్తరాదినైతే, అప్పుడప్పుడు మాత్రమే తండ్రి స్థానంలో కుమారుడు రాజ్యానికి వచ్చాడు.

ఉత్తరాన ఉన్న రాజులందరు చెడ్డవారే! కొందరైతే యితరులకంటె మరీ చెడ్డవారు. యెజెబెలు అను తన భార్యతోనున్న అహాబు అందరిని మించిన చెడ్డవాడు. అహాబు పరిపాలన కాలంలో, భూమిమీద జీవించినవారందరిలో బహు వింతైన మనిషిని దేవుడు పంపించాడు: అతడు ప్రవక్తయైన ఏలీయా.

ఈ గ్రంథం యిర్మీయా వ్రాసినట్టు యూదుల పారంపర్యం అంటుంది. ఒకవేళ అతడు వ్రాసినట్టయితే, రాజులచేతను, ప్రవక్తలచేతను భద్రపరచబడిన రికార్డులను ఉపయోగించడానికి పరిశుద్ధాత్మవలన దాఖలు చేయబడవలసియుంటుంది (1 రాజులు 11:41; 2 దినవృత్తాంతములు 9:29; మొదలైనవి; యెషయా 36–39; 2 రాజులు 18–20లతో పోల్చు). అతడే లేఖకుడైయుంటే, 2 రాజులు చివరి అధ్యాయము ఎవరో ఒకరిచే చేర్చబడియుంటుంది.

**అవుట్‌లైన్**

I. సొలొమోను ఏలుబడి (1–11).
- A. బైబిల్లో అతి జ్ఞానియైన మనిషి (1–10).
  1. ఇశ్రాయేలీయులందరి మీదనుండిన మూడవ రాజు (1, 2).
  2. సొలొమోను జ్ఞానాన్ని కోరుకొనడం (3).
  3. సొలొమోను అధికారము, ఐశ్వర్యం జ్ఞానము (4).
  4. దేవాలయాన్ని నిర్మించడం (5–8).
  5. సొలొమోను రాజ్య శోభ (9, 10).
- B. బైబిల్లో బహు అవివేకియైన మనుష్యుడు (11).
  1. సొలొమోను భార్యలు (11:1–3).
  2. భ్రష్టత్వము (11:4–8).
  3. అధికమైన రాజ్య భాగం తీసివేయబడుతుంది (11:9–40).
  4. సొలొమోను మరణం (11:41–43).

II. విభాగ రాజ్యము (12–22).
- A. రాజ్యము విభాగింపబడడం (12:1–24).
- B. దానివెంట వచ్చిన చరిత్ర (12:25–22:53).
  1. ఇశ్రాయేలులో యరోబాము ఏలుబడి (12:25–14:20).
  2. యూదాలో రెహబాము ఏలుబడి (14:21–31).
  3. అబీయా ఏలుబడి (15:1–8).
  4. ఆసా ఏలుబడి (15:9–24).
  5. ఇశ్రాయేలులో నాదాబు ఏలుబడి (15:25–31).
  6. ఇశ్రాయేలులో బయెషా ఏలుబడి (15:32–16:7).
  7. ఇశ్రాయేలులో ఏలా ఏలుబడి (16:8–14).
  8. ఇశ్రాయేలులో జిమ్రీ ఏలుబడి (16:15–20).

9. ఇశ్రాయేలులో ఓమ్రి ఏలుబడి (16:21-28).
10. ఇశ్రాయేలులో అహాబు ఏలుబడి (16:29-22:40); ఏలీయా పని!
11. యూదాలో యెహోషాపాతు ఏలుబడి (22:41-50).
12. ఇశ్రాయేలులో అహజ్యా ఏలుబడి ఆరంభం (22:51-53).

**1 రాజులనుండి పాఠాలు**

క్రైస్తవుడవ్వాలనే తీర్మానానికి తరువాత, తీసికోవలసిన అతి ముఖ్యమైన తీర్మానం ఎవరిని చేసికోవాలనేది. సొలొమోను అన్య భార్యలను చేసికొన్న సంగతియు, అహాబు యెజెబెలును చేసికొన్న సంగతిని గూర్చి ఆలోచించు.

"పెద్దల సలహాను నిరాకరించిన" రెహబాము తన సాటివారి మాటలను ఆలకించాడు. రెహబామునుండి నేర్చుకుందాం (12:8; 1 కొరింథీయులకు 15:33).

దేవుని ఆజ్ఞలను లక్ష్యపెట్టడం తగ్గిపోయినప్పుడు విభజన తప్పక వస్తుంది.

బైబిల్లోని బహు విషాదకరమైన కథలలో, అబద్ధాన్ని నమ్మి చంపబడిన ప్రవక్తయొక్క కథ ఒకటి (13). ఆయన పక్షంగా మాట్లాడుతున్నామనేవారిని పరీక్షించాలని దేవుడు మనలను బాధ్యులుగా ఎంచుతాడు (1 యోహాను 4:1).

బాప్తిస్మమిచ్చు యోహాను ఏలీయా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై మెస్సీయా (యేసు) యొక్క మార్గాన్ని సిద్ధపరచడానికి వస్తాడు (మలాకీ 3:1-3; మత్తయి 17:10-13).

## నీటిని ఆపుచేసింది ఎవరు? (1 రాజులు 17:1-16)

నీ యింట నీటిని ఎవరైనా ఆపుచేసినట్టుందా? ఆలాగైతే, నీకు రెండు ప్రశ్నలు వస్తాయి: "నీటిని ఆపింది ఎవరు?" మరియు "ఎందుకు?" 1 రాజులు 17:1-15 చదివేటప్పుడు, "నీటిని ఆపింది ఎవరు?" మరియు "ఎందుకు?" అని మనం అడుగుతాం.

"ఎందుకు?" అనే ప్రశ్నతో మనం సతమతమౌతాం. "దేవా నాకు చేతనైనంత శ్రేష్ఠమైనవాటిని జరిగిస్తున్నా, ఈ చెడ్డవన్నీ నాకు ఎందుకు సంభవిస్తున్నాయి?" "ఎందుకు?" అనే ప్రశ్నను మనం ఆలోచిస్తుండగా యెషయా 55:8, 9ని మనస్సులో ఉంచుకోవాలి. ఇతరులకు మనం ఈ లేఖనం వర్తింపజేసినంత కాలం మనం మంచిగానే ఉంటాం. మనకు దాన్ని వర్తింపజేసికొనడం కష్టం!

I. ఇశ్రాయేలులో దేవుడు ఎందుకు నీళ్లను ఆపివేశాడు (17:1)?
   A. ఇశ్రాయేలులో ఏమి జరిగిందో రివ్యూ చేద్దాం.
      1. ద్వితీయోపదేశకాండము 7:1-6 అన్య దేశాలవారితో వివాహం చేసికోవద్దని గమనించు. ఈ హెచ్చరిక గౌరవించబడలేదు. అహాబు ప్రక్క యెజెబెలు ఉంది.

2. ఈ భయముకొరకు దేవుడు ఏమి చేశాడు? ఆయన అహాబునొద్దకు ఏలీయాను పంపాడు: 1 రాజులు 17:1. మూడున్నర సంవత్సరాలు వర్షింపలేదు (లూకా 4:25; యాకోబు 5:17). “సంవత్సరములు” అనే పదాన్ని గుర్తుంచుకో.

B. దేవుడు ఇశ్రాయేలు నీటిని ఎందుకు ఆపు చేశాడు?

1. దేవుని హెచ్చరిక (ద్వితీయోపదేశకాండము 7) వెంటాడబడింది (ద్వితీయోపదేశకాండము 11:16, 17). వర్షింపవద్దని ఏలీయా ప్రార్థించాడు (యాకోబు 5:17). ద్వితీయోపదేశకాండము 11లో ఏమి జరుగుతుందని భయపెట్టాడో దాని నిమిత్తం అతడు ప్రార్థించియుంటాడు.

2. “ఎందుకు?” అనే ప్రశ్నకు దేవుడు జవాబు యియ్యవచ్చు:

ఎ. “ఎందుకంటె జనులు నా మాటకు అవిధేయులయ్యారు వారు శిక్షకు అర్హులు.”

బి. “నా నమ్మకమైన దాసుడు మనఃపూర్వకముగా ప్రార్థించాడు.”

సి. “నేను దేవుడననియు; వారు మారుమనస్సు పొంది నావైపు తిరుగునట్లు వారి దోష భరితమైన మార్గాలు చూపడానికి.”

II. కెరీతు వద్ద దేవుడు నీళ్లను ఎందుకు లేకుండ చేశాడు (17:2–7)?

A. అహాబును హెచ్చరించిన మీదట, దేవుడు తన సంకల్పంలోని రెండవ మెట్టు నిచ్చాడు.

1. ఒక్కొక్క అడుగు ఎలా వేయాలో ఏలీయా చెప్పబడ్డాడు.

2. రెండవ మెట్టు కనిపెట్టబడింది కాదు: “కెరీతు వాగువద్ద దాగియుండుము” (3, 4 వచనాలు).

3. దేవుడు చెప్పినదానిని ఏలీయా చేశాడు (5, 6 వచనాలు).

ఎ. “కెరీతు” అంటే “వేరు చేయబడుట” లేక “తుంచివేయబడుట.” ఒక సంవత్సరం వరకు, ఏలీయా వాగునొద్ద నివసించినందున యితరులనుండి వేరుచేయబడ్డాడు.

బి. పనిలేని ఈ కాలము ఏలీయా మీద భారంగా ఉండియుండవచ్చు.

B. అప్పుడు దేవుడు కెరీతు వద్ద నీటిని ఎండిపోజేశాడు!

1. ఎక్కడ ఉండమని దేవుడు కోరాడో ఏలీయా అక్కడ ఉన్నాడు కాని నీళ్లు తీసివేయబడ్డాయి! (7 వ.).

2. కెరీతునొద్ద దేవుడు నీటిని ఎందుకు ఆరిపోజేశాడు?

ఎ. ఎందుకంటె ఏలీయా ప్రార్థించాడు (7 వ.; యాకోబు 5:17). కొన్నిసార్లు మనం ఎదురుచూడని విధానంలో మన

ప్రార్థనలకు బదులు యివ్వబడుతుంది.

బి. ఎందుకంటే యిది తరువాత అంచెకు సమయం. మన జీవితాలకు దేవునిని ఆయన సంకల్పాన్ని మనం విశ్వసించ నేర్చుకొనవలసియుంటుంది.

III. సారెపతు వద్ద దేవుడు నీటిని ఎందుకు ఆపివేశాడు (17:8–16)?

A. సారెపతుకు వెళ్లవలసిందిగా దేవుడు ఏలీయాకు తెలిపాడు (8, 9 వచనాలు).

1. ఇశ్రాయేలుకు నేరుగా ఉత్తరాన, ఫెనీకేలోని సముద్ర తీరముననున్న ఒక చిన్న పట్టణము సారెపతు. ఇది ఏలీయా ఉన్న చోటునుండి 75నుండి 100 మైళ్లు ఉత్తర దిశగా ఉంటుంది. ఏలీయా యింకను తెలియబడనివాడుగా ఉండిపోయాడు. అతడు విధవరాలి యింట ఉంచబడ్డాడు.

2. ఏలీయా ఎలా స్పందించాడు? "అతడు లేచి వెళ్లాడు."

B. ఏలీయా అక్కడికి వెళ్లినప్పుడు, నీళ్లు అక్కడ కూడ నిలిపివేయబడ్డాయి!

1. ఏ విధవరాలి వద్ద ఏలీయా బస చేయాలో ఆ విధవరాలు ఆకలి బాధతో చావనైయుంది!

2. సారెపతులో దేవుడు నీళ్లను ఎందుకు నిలిపివేశాడు?

ఎ. ఇశ్రాయేలులోని సమస్య ఉత్తరంనుండి వచ్చింది, గనుక వారు కూడ ఈ పర్యవసానాలలో పాలుపొందాలి.

బి. తాను సంపూర్ణంగా దేవుని మీద ఆధారపడవలసిందని ఏలీయాకు నొక్కి చెప్పబడుతుంది.

సి. యెహోవా నిజమైన దేవుడని పేద విధవరాలిని ఒప్పించడానికి.

ముగింపు

A. జీవితంలో మనకు ఏమి సంభవించినా, దేవుడు మనలను విడిచిపెట్టలేదు కాని ఆయన యింకను ప్రేమిస్తున్నాడని మన అవసరతలకు ఆయన ఏర్పాటు చేస్తున్నాడని మనం గ్రహించడం ఎంత అవసరమో (యెషయా 49:14–16)!

B. 1 రాజులు 17:1–15లోని గొప్ప పాఠాలలో కొన్ని యిక్కడ యివ్వబడ్డాయి:

1. మనకు అర్థం కానప్పుడు సహితం మనం దేవునికి లోబడాలి.

2. మనకు గ్రహింపు కాకపోయినా, దేవునియందు నమ్మికయుంచాలి.

3. నీకు కలిగియున్న దేనికైనా దేవుని స్తుతించు – నీవు కావాలని

కోరుకున్నవి నీకు లేకపోయినప్పుడు సహితము ఆయనను స్తుతించు.